నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12


సింగరేణి పెర్క్స్ ట్యాక్స్‌ను చెల్లించాలి. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు ఇప్పించాలి. మందమర్రి షెడ్యూల్ ఏరియా కింద నోటిఫై ఉంది. ఏదైనా సవరణ చేయించి ఇండ్ల పట్టాలిప్పించాలి. మందమర్రి మున్సిపాలిటీలో ఎన్నికలు జరిగేలా చూడాలి. మంద మర్రిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. మందమర్రి- రామకృష్ణాపూర్ పట్టణాలకు అనుకూలంగా ఉన్న ప్రాంతంలో 50 పడకల దవాఖాన నిర్మించాలి. మందమర్రి పట్టణంలో తోలు పరిశ్రమ ఏర్పాటు చేయాలి.

**సీఎంను మరిన్ని కోరిన బాల్క..**



సభా వేదికపై నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన సుమన్



మందమర్రి ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

## సూట్‌కేస్‌గాళ్లు కావాల్నా..

# సుమన్ కావాల్నా..

### ప్రజలారా దయచేసి ఆలోచన చేయాలి..

.. 2, 4-5లో



చంటి పిల్లాడితో సభకు వస్తూ..

- దోపిడీదారుల మాటలు నమ్మి మోసపోవద్దు..
- ఎన్నికలు వచ్చినయంటే వీళ్ల కడుపుల నిండా ప్రేమలు దేవుకస్తయ్..
- పేకాట క్లబ్‌లు పెట్టి, మంది తలలు కొడుతున్నోళ్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు
- గోల్‌మాల్ గోవిందం గాళ్లను గోల్‌మాల్ చేయనంత కాలం ఈ దరిద్రమే ఉంటది..
- సుమన్ రాక ముందు చెన్నూర్ ఎలా ఉండే.. వచ్చాక ఎలాగైంది..
- బాల్క సుమన్‌కు 60 వేల మెజార్టీ ఇస్తే మందమర్రికి డిగ్రీ కాలేజీ
- మందమర్రి 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యమంత్రి కేసీఆర్

"**పార్టీలు మార్చి సూట్‌కేసులు** పట్టుకొని వస్తే చాలు మనం గెలిచిపోవచ్చని కొందరు అనుకుంటున్నరు. అలాంటోళ్లు గెలిస్తే ఏం చేయకున్నా వేళకు సూట్‌కేసులు పట్టుకొని పోతే గెలుస్తమనే అభిప్రాయం వస్తది. మరి సూట్‌కేసులతో వచ్చే దోపిడీదారులు కావాల్నా.. జేబుల పైసలు లేకుండా వచ్చే సుమన్ లాంటి వ్యక్తి కావాల్నా.. చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు దయచేసి ఆలోచన చేయాలి'' అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో మంగళవారం జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. సుమన్ తెలంగాణ కోసం పేగులు తెగేదాక కొట్లాడి జైళ్ల పాలైండు. ప్రజలు అవకాశమిస్తే ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచిండు. ఈసారి సుమన్‌ను 50 వేల నుంచి 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించండి. సుమన్ నా బిడ్డలాంటోడు.. రెండు పనులు చేస్తడు. ఇక్కడ చెన్నూర్‌లో మీ సేవ చేస్తడు. అక్కడ పార్టీ కోసం మా ఇంట్లనే ఉంటడు. ముఖ్యమంత్రి చెయ్యి కిందనే ఉంటడు కాబట్టి ఏ పని చెప్పినా ఆగకుండా నడుస్తదన్నారు. మంచి బెనిఫిట్ అయ్యే ఆస్కారం ఉంటుందన్నారు.

*- మంచిర్యాల, నవంబర్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కాంగ్రెస్‌లో చిచ్చు

### ఇప్పటికే ఆదిలాబాద్‌లో కీలక నేతల రాజీనామా

- బోథ్ అభ్యర్థి మార్పు విషయంలో తుడుందెబ్బ ఆందోళన
- రేవంత్ టికెట్లమ్ముకున్నారని మండిపాటు
- టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం
- ఆదివాసులకు ద్రోహం చేశారని ఆవేదన
- కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతామని హెచ్చరిక

IV

**ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో** టికెట్ల పంపిణీ వ్యవహారం మరో చిచ్చు రేపింది. జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా, ఆదిలాబాద్ టికెట్ విషయంలో పార్టీ సీనియర్లు ఇప్పటికే పదవులు, సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇక బోథ్ నియోజకవర్గ టికెట్‌ను వన్నెల అశోక్‌కు కేటాయించిన అధిష్ఠానం ఆయనను పక్కన పెట్టి ఆడే గజేందర్‌కు బీ ఫామ్‌ను అందజేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆదివాసులు ఆందోళనలు చేపట్టారు. ఆదిలాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్ టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపించిన తుడుందెబ్బ నాయకులు, జిల్లాలో నేడు(బుధవారం) ఆయన పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

*- ఆదిలాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)*



ఆదిలాబాద్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తుడుందెబ్బ నాయకులు